ప్రజాశక్తి

మంగళవారం 5 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మిర్చి ధరల పెరుగుదల!

రైతులకు దక్కని 'గిట్టుబాటు' - వ్యాపారుల సిండికేట్‌తో యార్డులో మాయాజాలం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చియార్డులో ధరలు స్వల్పంగా పెరిగాయి. ప్రస్తుతం కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు ఎక్కువగా యార్డుకు వస్తోంది. వేసవి సెలవుల తరువాత గతనెల 10న యార్డులో క్రయ విక్రయాలు పునరుద్ధరించారు. దాదాపు రెండు నెలలుగా యార్డుకు సగటున రోజుకు 40 నుంచి 45 వేల బస్తాలు వస్తున్నాయి. సోమవారం 48,484 టిక్కీల సరకు వచ్చింది. ఇందులో 45,996 టిక్కీలు అమ్ముడుపోగా పాత నిల్వలతో కలిపి ఇంకా 6,699 టిక్కీలు నిల్వ ఉన్నాయి. ప్రస్తుతం కనీస ధర రూ.9500, గరిష్ట ధర రూ.14 వేలు లభిస్తోంది. నాన్ ఎసి కామన్ వెరైటీలు కనిష్టం క్వింటాళ్ రూ.10 వేలు, గరిష్టం రూ.14 వేలకు పెరిగాయి. గత నెల కంటే క్వింటాళ్ క్వింటాలు రూ.వెయ్యి నుంచి రూ.2 వేలు పెరిగాయి. స్పెషల్ వెరైటీల్లో కూడా దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఎసి వెరైటీల్లో కామన్ రకాలు కొన్ని రకాలకు రూ.13 వేల నుంచి రూ.14,800 వరకు ధర వచ్చింది. స్పెషల్ వెరయిటీ తేజ క్వింటాలు కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.14 వేలు వచ్చింది.గత నెలలో ఈ ధరలు రూ.9 వేలు, రూ.12 వేలుగా ఉన్నాయి. గత వారం నుంచి స్వల్పంగా పెరుగుదల కన్పిస్తోంది.

ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న 132 కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 60 వేల టిక్కీలు నిల్వ ఉన్నాయి. గత రెండు నెలల కాలంలో దాదాపు 20 లక్షల టిక్కిలు విక్రయించారు. వీటిల్లో వ్యాపారులు, రైతులకు చెందినవి ఉన్నాయి. ఈ ఏడాది మిర్చి వ్యాపారులంతా సిండికేట్ అయ్యి ధరలు తగ్గించారన్న ఆరోపణలు వచ్చాయి. చైనాకు మాత్రమే దాదాపు రెండు లక్షల టన్నుల మిర్చి ఎగుమతి చేశారు. కొన్ని నిల్వలకు మాత్రం మిర్చిపై పురుగు మందుల అవశేషాలు ఉన్నాయని చైనా నుంచి తిప్పి పంపారు. ఇతర దేశాలకు కూడా మరో లక్ష టన్నుల ఆర్డర్లు వచ్చాయి. ఆర్డర్లు లేవనే సాకుతో సగానికి సగం ధరలు తగ్గించిన వ్యాపారులు ఆర్డర్లు పొంది ఎగుమతి చేసుకుంటున్నారు. దేశీయంగా దాదాపు 30 శాతం వినియోగించే అవకాశం ఉండటంతో ఇతర ప్రాంతాలకు పంపుతున్నారు. ప్రస్తుతం కోల్డ్ స్టోరేజీల్లో నిల్వలు నెమ్మదిగా బయటకు వస్తున్నాయి. 2024 వరకు క్వింటాళ్‌కు కనీస ధర రూ.18 వేల వరకు పలకగా ఈ ఏడాది కనీస ధర రూ.9 వేలకు తగ్గింది. సీజన్ ముగిసిన తరువాత కొన్ని రోజులుగా ధరలు పెరగడం ప్రారంభమైంది. 10 రోజులుగా క్వింటాలుకు రూ. వెయ్యి నుంచి రూ.2 వేల వరకు పెరిగాయి. ప్రస్తుతం ఈ పెరుగుదల కొనసాగుతుందా మళ్లీ ధరలు తగ్గిస్తారా అనే ▶ 2లో

సెల్‌ఫోన్లను మూటగట్టి నరసరావుపేట సిడిపిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీల ఫోన్ల ఉద్యమం

పని చేయని సెల్‌ఫోన్లను అధికారులకు అప్పగించి ఆందోళన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా, పొన్నూరు

పనిచేయని సెల్‌ఫోన్లను తీసుకొని కొత్త సెల్‌ఫోన్లు ఇవ్వాలని, యాప్‌లు పనిచేయడానికి అవసరమైన నెట్వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ఆందోళనలు చేపట్టారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఒ కాంత కుమారికి సెల్‌ఫోన్లను అప్పగించిన సందర్భంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ ఒకవైపు యాప్‌ల భారం, మరోవైపు సక్రమంగా పనిచేయని ఫోన్లతో అంగన్వాడీలకు పని ఒత్తిడి పెరిగి ▶ 2లో

సెల్‌ఫోన్లను మూటగట్టి పొన్నూరు సిడిపిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

మాట్లాడుతున్న హరిబాబు, ఇతర నాయకులు

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి-గుంటూరు

అన్నదాత సుఖీభవను కౌలురైతులకు వర్తింప చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు కోరారు. సోమవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 నుండి 70శాతం భూమిని కౌలురైతులే సాగుచేస్తున్నారని, వారికి గుర్తింపు కార్డులు, పంట ఋణాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలంటే భూ యజమాని సంతకం కావాలనే నిబంధన వల్ల గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారన్నారు. ఒకవైపు అధికారులు సిసిఆర్‌సి కార్డులు తీసుకోవాలని ప్రచారం చేస్తున్నా ఆచరణలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు దక్కట్లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కౌలు రైతుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. కౌలురైతులు అనేక వ్యయ ప్రయాసలకోర్చి పంటలు పండిస్తున్నారని, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారని, అతివృష్టి, అనావృష్టి వల్ల దిగుబడులు తగ్గుతున్నాయని, మరోవైపు వరి, పత్తి, మిర్చి, శనగ, నల్లబర్లీ పొగాకు ధరలేక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ దుగ్గిరాల మండలం చినకొండూరు లంకభూముల రైతులకు వ్యక్తిగత పంట ▶ 2లో

క్షతగాత్రునితో మాట్లాడుతున్న సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్

క్వారీ మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొణిదెన గ్రామ పరిధిలోని సత్యకృష్ణ క్వారీలో జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, క్షతగాత్రులకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం, కోలుకునే వరకు ఉచిత మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని జిబిఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సిఐటియు నాయకులు సోమవారం పరామర్శించారు. ఇద్దరికి కాలు తొలగించాల్సిన పరిస్థితి రావొచ్చని వైద్యులు ▶ 2లో

గంజి వెంకయ్య-సాంబ్రాజ్యం గార్ల ఉచిత కళ్యాణ మండపం వ్యవస్థాపకులు,
చేనేత విభాగానికి ఎనలేని కృషి చేస్తున్న చేనేత ముద్దుబిడ్డ, మంగళగిరి మాజీ మున్సిపల్ ఛైర్మెన్,
ఆప్కో మాజీ ఛైర్మెన్ సి.కె. హై స్కూల్ కరస్పాండెంట్ మరియు జనసేన పార్టీ నాయకులు

గౌ॥ శ్రీ గంజి చిరంజీవి గారికి

జన్మదిన శుభాకాంక్షలు..

మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు

జీవాల పెంపక రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

ప్రజాశక్తి - వినుకొండ

ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావు కోరారు. పట్టణంలోని మార్కాపురం రోడ్డు గొర్రెల మండిలో సోమవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆగస్టు 17, 18 తేదీలలో రాష్ట్ర మహాసభ ఒంగోలులో జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 2.21 కోట్ల గొర్రెలు మేకల సంపద ఉందని, 5 వేలకు పైగా పెంపకం దార్ల సహకార సంఘాలు, నాలుగు లక్షల కుటుంబాలకు పైగా ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గొర్రెలు మేకల పెంపకం రంగానికి ప్రభుత్వం నిధులు కేటాయింపు చేయడం లేదని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, కుక్కల దాడుల్లో వివిధ రకాల జబ్బులతో గొర్రెలు చనిపోయి పెంపకం దారి తీవ్రంగా నష్టపోతున్న బీమా పథకాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. అటవీశాఖ అధికారులు గొర్రెలను అడవుల్లోకి రానివ్వడం లేదని, పశువుల పోరంబోకు భూములు, కుంటలు, దారుడు ఆక్రమణ గురవుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం లేదని, మేత, నీటి కొరత, పశు వైద్యం అందక ఈ రంగం అభివృద్ధి కుంటుపడుతోందని చెప్పారు. మందులు, టీకాలు, డీ వార్మింగ్ కోసం బడ్జెట్లో నిధులు పెంచాలని, నాబార్డ్ ద్వారా 50 శాతం సబ్సిడీ రుణాలివ్వాలని కోరారు. పి.వెంకట్రావు, బి.ఆంజనేయులు, కె.వెంకట్రావు, ఐలయ్య, గురవయ్య, అంజయ్య, గంగయ్య పాల్గొన్నారు.

ప్రజల ఆదరణతో ఉత్సాహం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పేరిట ఇంటింటికి వెళ్తుంటే ప్రజలు ఆదరిస్తున్న తీరుతో మరింత ఉత్సాహం కలుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 27, 28, 29 వార్డులు, రొంపిచర్ల మండలం వీరవట్నం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. నాయకులు పి.నాగిరెడ్డి, జి.సురేష్, పి.జగ్గయ్య, సిహెచ్.సుబ్బారావు పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాధాన్యంపై తల్లులకు క్విజ్

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని ఏనుపాల సెక్టర్ పరిధిలో పెదకంచర్ల నాలుగవ అంగన్వాడి కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడి సూపర్వైజర్ దేవిబాయ్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పనిసరిగా తల్లులకు పట్టించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఎఎన్ఎం దేవిక, అంగన్వాడీ కార్యకర్తలు నాగమల్లేశ్వరి, రూన్నీరాణి, సులోచన, శివకుమారి, పద్మ ఆశా వర్కర్లు నాగమణి, సుజాత మోసమ్మ పాల్గొన్నారు. వినుకొండ పట్టణంలోని లైబ్రరీ బజార్ అంగనవాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ శేషాకుమారి, ఎఎన్ఎం అశ్విని, అంగన్వాడి కార్యకర్తలు సుజాత, రత్నకుమారి, సుచరిత, రమాదేవి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ కాల్వలకు 58 ఏళ్లు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేసి నేటితో 58 ఏళ్లు పూర్తయ్యాయి. కృష్ణానదిపై నిర్మించిన ఈ బహుళార్థసాధక ప్రాజెక్టు మానవ నిర్మిత ఆనకట్టల్లో ప్రపంచంలోనే అతిపెద్దది. 1967 ఆగస్టు 4న నాటి ప్రధాని ఇందిరాగాంధీ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేసి సాగర్‌ను జాతికి అంకితం చేశారు. బీడుగా ఉన్న భూముల్లో సిరులు పండించిన సాగర్ జలాలు నేటికీ తెలుగు రాష్ట్రాలకు జీవనాడిగా నిలుస్తున్నాయి. లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తున్నాయి.

586.50 అడుగుల వద్ద సాగర్ నీటిమట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్



నాగార్జునసాగర్ జలాశయం నీటి మట్టం పూర్తిస్థాయికి చేరువలో ఉంది. ఎగువ శ్రీశైలం జలాశయం నుండి 66,407 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 586.50 అడుగులవద్ద ఉంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 302.9125 టీఎంసీల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,664 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 5088 క్యూసెక్కులను, ఎడమ కాల్వద్వారా 8280 క్యూసెక్కులను, ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కులను, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తంగా 44,132 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నరసరావుపేటలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సారథ్యం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లాలో బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటించారు. నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్డులోని కెబిఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, బీజేపీ నాయకులు నలబోతు వెంకట్రావు, పలువురు బిజెపి నాయకులతో కలిసి పట్టణ ప్రముఖులతో, ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధాని అమరావతి పరిసర ప్రాంతాలైన కృష్ణ, గుంటూరు, తెనాలి, పల్నాడు జిల్లా ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పల్నాడు ప్రాంతంలో పొగాకు ఎక్కువగా సాగు చేస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని టొబాకో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నాగార్జున సాగర్ కుడి కాలువను మరింత బలోపేతం చేసి కాలువ ద్వారా నీరు సక్రమంగా సరఫరా అయ్యే సౌలభ్యం ఉంటుందన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాల తొలగింపు

నరసరావుపేట పట్టణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటిస్తున్న నేపథ్యంలో పట్టణంలో ప్రధాన వీధులను బిజెపి జెండాలను కట్టారు. ఈ క్రమంలో పట్టణ నడిబొడ్డున ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప గేట్లకు కట్టిన బిజెపి జెండాలను బిఎస్‌పి పల్నాడు జిల్లా అధ్యక్షుడు బాబురావు తొలగించి రోడ్డుపై పడేశారు. దేశానికి దిశానిర్దేశం చేసే దిక్సూచి లాంటి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేయకపోవడాన్ని నిరసిస్తూ బిజెపి జెండాలు తొలగించానన్నారు. దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిజెపి వైఖరి తేటతెల్లమైందన్నారు. బిజెపి మతతత్వాన్ని ప్రోత్సహిస్తుందనడానికి ఇదొక నిదర్శనమన్నారు.

గంబుషియా చేపలు విడుదల

ప్రజాశక్తి - క్రోసూరు : గంభుషియా అను చిన్న చిన్న చేపలు నీటి స్థావరంలో వదిలినట్లయితే దోమలు పుట్టవని, దోమలను ఈ చేపలు తిని బ్రతుకుతాయని తద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించవచ్చునని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. కోసూరు మండలంలోని పీసపాడ్, ఎర్రబాలెం, అనంతవరం, క్రోసూరు, విప్పర్ల తదితర గ్రామాల్లో వాడుకులో లేని బావుల్లో గంబుషా చేపలను చేసినట్టు ఆయన తెలిపారు. జాతీయ కీటక జనిత నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

క్వారీ మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి : సిఐటియు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఘటనపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. వలస కార్మికుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సత్యకృష్ణ క్వారీలో అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నాయనే విమర్శల నేపథ్యంలో సమగ్ర విచారణ చేయాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.14 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున క్వారీ యాజమాన్యం ప్రకటించిందని, సహాయాన్ని ఇంకా పెంచి ఇవ్వాలని, ప్రభుత్వం కూడా త్వరితగతిన స్పందించి పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా క్వారీల్లో భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పరామర్శించిన వారిలో సిఐటియు జిల్లా కోశాధికారి డి.శివకుమారి, నరసరావుపేట మండల కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ ఉన్నారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

రుణాలు మంజూరు చేయాలని కోరారు. కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ జిల్లాలో సుమారు లక్ష మంది కౌలురైతులున్నారని, వీరికి గుర్తింపు కార్డులిచ్చి, పంటరుణాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో లీడ్ బ్యాంక్ రూ.170 కోట్లు కౌలు రైతులకు రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఆచరణలో అమలు కావట్లేదన్నారు. కౌలురైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. నల్లబర్లీ పొగాకు కొనగోలు కేంద్రాలు పెంచి మొత్తం రైతుల వద్ద ఉన్న పొగాకు కొనగోలు చేయాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో వుంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌలురైతు సంఘం జిల్లా నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, పి.కృష్ణ, అమ్మిరెడ్డి, వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఫోన్ల ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన విరమించుకోవాలన్నారు. ఫోన్ సక్రమంగా పనిచేయక, సరుకులు నెలలో ఒక్కసారిగా ఇవ్వకపోవడం వంటి కారణాలతో అంగన్వాడీలతో పాటు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మాతా, శిశువు సంరక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని కోరారు. 5జి ఫోన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినా సరైన స్పందన లేదన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరులోని సిడిపిఒ కార్యాలయంలో సెల్ఫోన్‌లు ఇచ్చిన సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సుకన్య, మంజుల మాట్లాడారు. తాము సెల్ ఫోన్ ఇవ్వడానికి వస్తామని తెలిసినా కూడా సిడిపిఒ ఉండకుండా తాము వచ్చే ముందే వెళ్లారని విమర్శించారు. అధికారులు కనీసం బాధలు వినడానికి కూడా సిద్ధం కాకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వర్కులు చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఎఫ్ఆర్ ఎస్ యాప్, ఇతర యాప్స్ రద్దు చేయాలని కోరారు. నరసరావుపేట కార్యక్రమంలో నాయకులు కవిత, నిర్మల, అంగన్వాడీలు మాధవి, విజయలక్ష్మి, రమణ, కమురూన్, హసీనా, ఏలీనా, పొన్నూరు కార్యక్రమంలో పద్మజ, కృష్ణ, విజయకుమారి, సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయ పాల్గొన్నారు.

మిర్చి ధరల పెరుగుదల!

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై రైతుల్లో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. 2019 నుంచి 2024 వరకు కనీస ధర రూ.18 వేలు, గరిష్ట ధర రూ. 27 వేల వరకు పలికింది. దీంతో రైతులు ఈ ఏడాది మిర్చి సాగుకు అధికంగా పెట్టుబడి పెట్టారు. ఎకరాకు రూ.2 లక్షల నుంచి రెండున్నర లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ధరలు తగ్గడంతో ఎకరాకు రూ.లక్ష వరకు నష్టపోయారు. ఈ ఏడాది ధరలు భారీగా పడిపోగా ప్రస్తుత ఖరీఫ్‌లో మిర్చి సాగుకు రైతులు ఆచితూచి అడుగు వేస్తున్నారు. గతేడాది ఐదు ఎకరాలు సాగు చేసిన రైతు ఈ ఏడాది మూడు ఎకరాల్లో ఇతర పంటలు వేసి రెండు ఎకరాల్లోనే మిర్చిని సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. సన్న, చిన్నకారు రైతులు మిర్చి సాగుకు విముఖత ప్రదర్శిస్తున్నారు.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.263/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ...Petitioner/Dhr
And:
J.S.Maleswara Prasad (Died) & others . . . Respondents/Jdrs
E.A. NOTICE IN ORDER 22 R. 9 OF C.P.C

R-12:
Smt. Gangavarapu Bharathi, W/o. Kesava Rao, Land Lady, Tenali.

Whereas the above decree holder has instituted the above E.A.263/24 O.22 R.9 CPC to sataside the order of abatment came in to existance by 28-8-11 for non filling of application under O.22 R.3 CPC to add him as the 2nd DHR in the above E.P.174/05. The said E.A.263/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.263/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025

Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.

బాలికను వేధిస్తున్న యువకునిపై ఫోక్సో కేసు

ప్రజాశక్తి తెనాలి

బాలికను వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్ చదువుతున్న 15 ఏళ్ల బాలికను చినరావూరు కు చెందిన యువకుడు విజయ్ వేధిస్తున్నాడు. బాలిక కళాశాలకు వెళ్లి వచ్చేసమయంలో ఇబ్బంది పెడుతున్నాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియజేయగా వారు పట్టణ వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్టు పోలీసులు సోమవారం తెలిపారు.

డ్రోన్ సాయంతో జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో పేకాడుతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరా సహాయంతో పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక పినపాడు ప్రాంతంలో సోమవారం సాయంత్రం త్రీ టౌన్ సీఐ ఎస్. రమేష్‌బాబు, సిబ్బంది డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశారు. నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. మూడు వేలు నగదు స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - విజయపురి సౌత్

మాచర్ల మండలం లోని ఎత్తిపోతల జలపాతం లో గత ఆదివారం ఈతకు వెళ్లి మతి చెందిన బాలుడి మతదేహం సోమవారం లభ్యమైనట్లు విజయపురిసౌత్ ఎస్ ఐ అశోక్ తెలిపారు.ఎస్ ఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడ చెందిన షేక్ సమీర్(17) తన స్నేహితుడు నజీర్ తో కలిసి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ తిలకించేందుకు వచ్చాడు.అనంతరం ఎత్తిపోతల చేరుకొని అక్కడ ఈతకు దిగారు. ప్రమాదవశాత్తు సమీర్ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. నజీర్ కు ఈత రావడంతో సురక్షితంగా బయటపడ్డాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురి సౌత్ ఎస్సై అశోక్ పేర్కొన్నారు.

'రాయల్' దొంగతనం

ప్రజాశక్తి- తాడేపల్లి

అతని కన్ను పడిందో" రాయల్ ఎన్ఫీల్డ్" వాహనం క్షణాల్లో మాయం అవ్వాల్సిందే. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటిదాకా సుమారు 100 దొంగతనాలు చేసినట్లు పోలీసు విచారణలో బయటపడింది. ఈ దొంగతనానికి పాల్పడిన ఇద్దరు ఘరానా దొంగలను తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు, ఎస్ఐ ప్రతాప్ కుమార్ సోమవారం అరెస్ట్ చేసి కోర్టు కు హాజరు పరిచారు. దీనికి సంబంధించి వివరాలు తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు తెలిపారు. తాడేపల్లి మండలం చిర్రావూరుకు చెందిన మామిళ్ళపల్లి శ్రీకాంత్, చిత్తూరు జిల్లా, పత్రపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి భరత్ కుమార్ లను సోమవారం చిరవూరులోని ఊరి చివర పాడుబడిన ఇంట్లో ఉన్న సమాచారం తెలుసుకొని అరెస్ట్ చేశారు. బుల్లెట్ వాహనాలు వరుస దొంగతనాలు చేయడంలో శశికాంత్ రాటుదేలేడు. తాడేపల్లి ప్రాంతంలో ఇటీవల పెద్ద ఎత్తు న బులెట్ వాహనాలు దొంగతనాలు జరిగే. ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి మురళీకష్ణ పర్యవేక్షణలో, తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు ఆధ్వర్యంలో తాడేపల్లి ఎస్ఐ సిహెచ్ ప్రతాప్ కుమార్, హెచ్ సి ఎం సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ ఎం రమేష్, ఎం పరమేష్, వి ప్రసాద్ రావులు దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచారు. గంజాయి కేసులో జైల్లో పరిచయమైన భరత్ కుమార్ తో కలిసి శశికాంత్ ఈ దొంగతనాలకు పాల్పడ్డట్టు సీఐ తెలిపారు. ఎనిమిది బుల్లెట్ వాహనా లకు స్వాధీనం చేసుకుని నిందితులను సోమవారం కోర్టులో హాజరు పరిచారు.

జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీకి సంబంధించి జిల్లా కలెక్టర్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎపి బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా యూనియన్ తరపున జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి యూనియన్ నాయకులు కతజ్ఞతలు తెలియచేశారు. బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సువర్ణ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నాల సాయికుమార్, నాయకులు మహేష్ వరదల, కేశంశెట్టి శ్రీనివాస, బ్రహ్మం రవి, రాజేష్, నవీన్, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి- తాడేపల్లి

పట్టణంలో ని, డోలాస నగర్ వద్ద రెండు బైకులు ఎదురె దురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బ్రహ్మానందపురానికి చెందిన మూడవ వ్యక్తి సంగం శ్రీనివాసరావుకి తలకు బలమైన దెబ్బ తగలడం వలన కోమాలోకి వెళ్లాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషయమంగా ఉన్నట్లు ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ డాక్టర్లు తెలిపారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)
మంగళగిరి కోర్టు నందు
O.S.No.54/2018

బిట్వీన్ :
బుడ్డి హరి కిరణ్ మరియు ఇతరులు ..... వాదులు
ఎదురు
బుడ్డి వేంకటేశ్వర రావు మరియు ఇతరులు ..... ప్రతివాదులు

To,
D14. Puchhakayala Vijay Kumar, S/o late Koteswara Rao
D15. Machineni Mohan Ganesh, S/o late Sambasiva Rao
D16. Machineni Yaswanth, S/o late Sambasiva Rao
Defendants 14 to 16 are R/o Vaddamanu Village - 522236
Thulluru Mandal, Guntur District.

యిందుమూలముగా మీకు తెలియుచేయునది ఏమనగా ఈ దావాలోని వాదులు, పై నం. దావాలో మిమ్ములను ప్రతివాదులుగా చూపించి తమ పరిహారము కొరకు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిన ను మీరు తీసుకొనకపోవుట వలన పై కోర్టు వారు మీకు ఈ పేపర్ ద్వారా తెలియచేయమని ది. 28.08.2025 కు వాయిదా యిచ్చియున్నారు. కావున ఆ రోజున మీరు స్వయముగా కానీ లేదా మీ ప్లీడరు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ తరపు వాదనలు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు పై దావాను తీర్మానించగలరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము
వాయిదా తేది:28.08.2025
మంగళగిరి

పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్
వాదుల తరపు న్యాయవాది

మహారాజశ్రీ నర్సరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ (సీనియర్ డివిజన్) జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 21/2023 ఐ.ఎ. 277/2025

జాస్తిరామయ్య ఇంకను ఇద్దరు .... పిటీషనర్లు /వాదులు
ఎదిరి
జాష్ఠి ఆదిశేషయ్య ఇంకను 16 మంది .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

రెస్పాండెంట్ నెం.13 :
పెనుగొండ విజయలక్ష్మి, భర్త : లేటు సాంబశివరావు, హిందువు, వయస్సు 73 సం॥లు, ఇంటి నెం.6-7-77, అరండల్‌పేట 7/5 లైను, గుంటూరు - 522 002. గుంటూరు టౌన్ మరియు పోస్టు, గుంటూరు మండలం, గుంటూరు జెసిజెసి

పై నెంబరు దావా వాదులు నీ భర్తగారన 8వ ప్రతివాదిపై దావా దాఖలు చేయగా సదరు 8వ ప్రతివాది చనిపోగా నిన్ను దావాలో 8వ ప్రతివాది భార్య అయినందున వారసులుగా చేర్చమని పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని మీకు నోటీసులు పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం సదరు పిటీషనుపై మీ నోటీసు నిమిత్తం ది. 22-8-2025న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.
నరసరావుపేట.

ఇట్లు
భృగుబండ మారుతీ నరశింహమూర్తి,
పిటీషనర్లు తరపు అడ్వకేటు,
నర్సరావుపేట..

NOTICE

IN THE COURT OF THE II ADDL. DIST. JUDGE : GUNTUR
I.A. No.774/2025 in O.S. No.129/2021

Between:
Digila Bhavani Kumari and Another. ... Petitioners/Plaintiffs
And
Shaik Nagulmeera & Others .... Respondents/Defendants

To,
R-1: Shaik Nagul Meera, S/o.Shaik Hussain Shariff, R/o.Door No.2-2-52, Main Road, Stambalagaruvu, Guntur.
R-3: Sri Shaik Rahamthulla, S/o. Late Shaik Khasim, R/o.Door No.2-6-63, Poleramma Street, 3rd line, Stambalagaruvu, Guntur.
R-4: Sri Pittala Venkata Rao, S/o.Venkateswarlu, R/o. Door No.4-74/2, Vemuluripadu(V),Phirangipuram (Md), Guntur Dt.
R-5: Sri Mamidala Srinivas, S/o.Samba Murthy, R/o. Door No.16-27-30/2,at Peddakota,OldGuntur,Guntur
R-6: Smt Badarupalli Sai Kala, W/o.Sankar, R/o. Door No.3-14-47, 1st line, Pattabhipuram, Guntur,
R-7: Sri Doddi Yugandhar Prasad, S/o.Mallikharjuna Rao, R/o.Flat No.TF-1, Tejaswi Homes, 3/1 Vidya Nagar, Guntur.
R-8: The Sub-Registrar, Nallapadu Sub-Registrar Office, Nallapadu, Guntur.
R-9: Vallapalli Riyana,W/o.Late Vallapalli Shaik Shariff.
R-10: Shaik Yusuf. S/o.Late Vallapalli Shaik Ham Shariff.
R-11: Shaik Abbas, S/o. Late Vallapalli Shaik Ham Shariff, R-9 to R-11 are R/o.Lam (V), Tadikonda Mandal Guntur Dist.,

పై నెంబరు ఐ.ఏలో రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టువారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది:13-08-2025**కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:13-08-2025.

సి. నరేంద్ర బాబు, పిటీషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, సెల్: 9246485115

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 2వ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.167/2023

బిట్వీన్:
పండిటి రమేష్ ... వాది
మరియు
రామిశెట్టి శృతి వగైరాలు ....ప్రతి వాదులు

టు,
1వ ప్రతివాది: రామిశెట్టి శృతి, భర్త.కొడాలి శ్రీనివాస్ కాంత్, నివాసం డోర్ నెం.120-14-541, న్యూ ఎల్ఐసి కాలనీ, పెదపలకలూరు, గుంటూరు.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి సమన్లు పంపించినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు తెలియజేయమని ది.06-08-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:06-08-2025

చంద్రగిరి బాబు రావు,
వాదితరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.243/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ...Petitioner/Dhr
And:
J.S.Maleswara Prasad (Died) & others . . . Respondents/Jdrs
E.A. NOTICE (SEC.5 OF LIMITATION ACT)

R-12:
Smt. Gangavarapu Bharathi, W/o. Kesava Rao, Land Lady, Tenali.

Whereas the above decree holder has instituted the above E.A.243/24 under Sec.5 of Limitation Act to condene delary of 1739 day to setaside the above E.P.174/05. The said E.A.243/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.243/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025

Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.262/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ...Petitioner/Dhr
And:
J.S.Maleswara Prasad (Died) & others . . . Respondents/Jdrs
E.A. NOTICE IN ORDER 21.R. 106 OF C.P.C

R-12:
Smt. Gangavarapu Bharathi, W/o. Kesava Rao, Land Lady, Tenali.

Whereas the above decree holder has instituted the above E.A.262/24 O.21 R.106 CPC to sataside the dismissal/default order dated 8-2-19 in the above E.P.174/05. The said E.A.262/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.262/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025

Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL CIVIL JUDGE: SENIOR DIVISION; NARASARAOPET
I.P NO. 14/ 2025

Between:
Thati Itham Raju ... Petitioner
And
Arubandla Neermala & Others .... respondants

1) Arubandla Neermala w/o Rangaraju, Hindu, finance Business, aged about 39 years, R/D No;1-64/12, Upparapalem village, Vinukonda Mandal and JCJC, Palnadu Dt.
2) Yadlapalli Sambasivarao S/o Galaiah, age 37 years, money lending and real estate business, R/o Hanuman Nagar, 3rd line, near Takshasila school, Guntur town and District
3) Adimalla Narasamma W/o Venkateswarlu, age 50 years, money lending business R/o Lakshmi Nagar 1/6, Guntur town and District.
4) Shaik Siddaiah S/o Mogala Saheb, age 55 years, commission agent and sheep mandi, R/o Hanuman Nagar, 1st line, near Brundavan apartment, Guntur town - 522004 and district,
5) Kummari Chandram S/o Peda Koteswara Rao, age 45 years, money lending business R/o Siva Rama Nagar, 7th line, opp. Bharat petrol bunk, Chuttu gunta, Guntur town and Mandal and District,
6) Sivaratri Nageswara Rao S/o Venkateswarlu, age 48 years, Sheep's business, R/o Raningaram village, Addanki Mandal and JCJC, Bapatla Dist,
7) Palaparthi Sivaiah S/o Venkateswarlu, age 30 years, money lending business R/o Kodandarama Nagar, 1st line, Guntur town and District and JCJC,
8) Devarakonda Sivamma W/o, age 50 years, Occu: mutton shop R/o Vinaya Nagar, 3rd lane, Budampadu village, Guntur rural Mandal, Guntur and JCJC.

పై నెం. ఐపి లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషనులో పిటిషనర్ పైన తెలిపిన రెస్పాండెంట్లు కాక ఇంకా ఎవరైనా ఉన్న యెడల పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుకొనమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది.18-8-2025వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదా ది.18-8-2025.

ఎం.హరీష్ కుమార్,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ నెం. 9000 727483

వేలం ప్రకటన
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.49/2024 ఇన్ ఓ.యస్.నెం.542/2017

బిట్వీన్:
సూర వెంకట సుబ్బారావు....డి.హెచ్.ఆర్.
మరియు
నక్కిశెట్టి వెంకట భవాణి.....జె.డి.ఆర్.

పై నెంబరు ఇ.పి.లో యిస్తిహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు.కావున వేలంపాటలో పాల్గోనదలచిన వారు ది.29-08-2025న ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై బహిరంగ వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. మరిన్ని వివరాలకు డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్ వారిని గాని లేదా శ్రీ కోర్టు వారి నాజరు గారిని గాని సంప్రదించగలరు.

షెడ్యూలు: గుంటూరుడి.,గుంటూరు సబ్ డి.,గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, గుంటూరు సిటీ, పాతగుంటూరులోని, సోమావారివీధి ఏరియాకు చెందిన గుంటూరు మున్సిపల్ పాతవార్డు నెం.7 రు, క్రొత్తవార్డు నెం.12రు, బ్లాకు నెం.10 రు, టి.యస్.నెం. 868 రు విస్తీర్ణం: య.2-00 సెంట్లు మింజుమలె మునిసిపల్ అసిస్ మెంటు నెం.21744/ఎ రు, మునిసిపల్ డోరు నెం. 16-8-444 రు గల ఆస్థిలో ఉత్తరపు వైపున, మున్సిపల్ ప్రస్తుత అసెస్మెంట్ నెం.72767 రు గల ఆస్థికి హద్దులు :తూర్పు: తాయి సాంబమూర్తి గారి డాబా ప్రహరిగోడ హద్దు. అ.9-04 లు, దక్షిణం:అడపాల దుర్గా భవాని ఆస్తి హద్దు,అ38-9లు,పడమర:మున్సిపల్ రోడ్డుహద్దు,అ10-01.1/2లు, ఉత్తరం:అడపాల జనార్ధనరావు గారి ఆస్థి హద్దు. అ:38-6 లు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
డి.హెచ్.ఆర్.విలువ:రూ10,00,000/-లు
అమీనా విలువ:రూ13,00,000/-లు
మార్కెటు విలువ:రూ10,01,760/-లు
వేలం తేది:29-08-2025,
ఫర్ ధర్ హియరింగ్:08-09-2025

M.V.S.S.అనిల్ కుమార్,
సి.యస్.సురేంద్ర నాథ్,
యమ్.యస్.యన్.మూర్తి,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్స్, గుంటూరు,
సెల్:8121513319,9440518784

కలెక్టరేట్‌లో స్పందనకు 91 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీల సత్వరమే పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రజల నుండి 91 అర్జీలను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, నరసరావుపేట ఆర్డీఓ కె.మధులత స్వీకరించారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

నేడు 'క్యాంటీన్‌లో టీ తాగుతూ మాట్లాడుకుందాం'

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో క్యాంటీన్ దగ్గరకు రండి 'టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి సోమవారం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల కష్ట సుఖాలు, నష్టాలు ప్రభుత్వ పరంగా రావాల్సిన డిఏలు, పిఆర్‌సి బకాయిలు, సంపాదిత సెలవు మంజూరు, జిపిఎఫ్ రుణాలు చెల్లిస్తున్న విధానాలు తదితర సమస్యలపై చర్చించు కోవాలని సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు చెప్పారు.

ఆన్‌కాల్ డ్రైవర్లుగా దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఆన్‌కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని డిపో మేనేజర్ జె.నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి చదివి హెవీ వెహికల్ లైసెన్స్ కలిగి ఏడాది గడిచి ఉండాలని, జీతం రోజుకు రూ.800 ఇస్తామని పేర్కొన్నారు. అర్హతున్నవారు 9959225431 నంబరుకు సంప్రదించి వివరాలు తెలుసుకుని హాజరవ్వాలని సూచించారు.

పసిబిడ్డ ఆపరేషన్‌కు డాక్టర్ సాయికృష్ణ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన ఆటో బాష కుమార్తె పసిబిడ్డకు గుండె ఆపరేషన్ చేయించాల్సి రావడంతో ఇది తెలిసిన సత్తెనపల్లి సాయికృష్ణ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్య స్పందించారు. రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.

నెహ్రూనగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

33/11కెవి శుద్ధ గుంతల సబ్ స్టేషన్ నుంచి వస్తున్న11కెవి మాచర్ల టౌన్-2 ఫీడర్ నందు మరమ్మతుల నిమిత్తం మంగళవారం నెహ్రూ నగర్, గుంటూరు రోడ్, శివప్రియ నగర్ ఏరియాలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మాచర్ల విద్యుత్ శాఖ ఏఇ కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌లా పనులు.. పని చేయని ఫోన్లు..

- అనేక రకాల యాప్‌లు.. సర్వర్ అందక అవస్థలు..
- అధికారులకు పాత ఫోన్లు తిరిగిచ్చి అంగన్వాడీల ఆందోళ
- కొత్త ఫోన్లు ఇవ్వాలని, ఒకే యాప్‌తో పని చేయించాలని డిమాండ్

సత్తెనపల్లిలో ఫోన్లతో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రభుత్వం తమకిచ్చిన ఫోన్లు సరిగా పని చేయకపోవడంతో పనులు సాగడం లేదని, వీటిని వెనక్కు తీసుకుని కొత్త ఫోన్లు ఇవ్వాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లాలోని పలుచోట్ల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ఆందోళనలు చేపట్టారు. ఫోన్లను అధికారులకు అప్పగించారు. ఇందులో భాగంగా సత్తెనపల్లిలోని సిడిపిఒ కార్యాలయం వద్దకు అంగన్వాడీలు తమ పాత ఫోన్లతో చేరుకున్నారు. ఈ ఫోన్లు తీసుకొని 5జితో కొత్త ఫోన్లు ఇవ్వాలని సిడిపిఒ శ్రీలతను కోరారు. అందుకు ఆమె నిరాకరించడంతో అంగన్వాడీలంతా ఆందోళనకు దిగారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, అహల్య మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కి ఇచ్చినన్ని పనులిస్తున్నారని, ఇంటర్నెట్ మాత్రం అందడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈకేవైసీ అయిన తర్వాత ఎఫ్ఆర్ఎస్ చేయాల్సి వస్తోందని, అది సరిగా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఫోన్లు, ఇంటర్నెట్ సరిగా లేకుండా పనులు చేయాలని వేధిస్తే ఎలాగని వాపోయారు. సమస్యను అధికారులకు చెబితే సొంతఫోన్లు కొనుక్కోండని, పక్కవారితో వైఫై కనెక్ట్ చేయించుకోండంటూ సలహాలిస్తున్నారని, ఇదెలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ ఫోన్లతో లబ్ధిదారులకు సరిగా సర్వీసు చేయలేకపోతున్నామని, లబ్ధిదారులు కూడా విసిగి వేసారి పోతున్నారని అన్నారు. అనేక రకాల యాప్‌లను రద్దు చేసి ఒకే యాప్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు మద్దతుగా సిఐటియు సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ పనికిరాని ఫోన్లు ఇచ్చి పని భారం పెంచి పనులు చేయాలని ఒత్తిడి చేస్తే ఎలా పనులవుతాయని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీంతో అంగన్వాడీల వద్ద ఉన్న పాత ఫోన్లను సిడిపిఒ వెనక్కి తీసుకున్నారు. అనంతరం సిడిపిఒకు అంగన్వాడీలు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ జె.రాజకుమార్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్దకు అంగన్వాడీలు వచ్చారు. అందరి ఫోన్లను సిడిపిఒకు అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీలు నాలుగైదేళ్ల గా 2జి ఫోన్ ఇవ్వటం, రకరకాల యాప్‌లతో పనులు చేయాల్సి రావడంతో సర్వర్ అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనిచేయని పాత ఫోన్లు స్థానే కొత్త ఫోన్లు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ వేధింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గత ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రకారం గ్రాడ్యుటీని వెంటనే అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ హజ్రా, డి.శాంతమణి, నాయకులు శివరంజని, బుజ్జి, వెంకటరామా, కవిత, రామలక్ష్మి, వెంకటరమణ, సుజాత, సరస్వతి, పద్మ, అరుణ, జయ కుమారి, మంగమ్మ, ఆసియా బేగం పాల్గొన్నారు.

నాదెండ్లలో ఫోన్లతో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - నాదెండ్ల

స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆందోళనలు చేశారు. తమ ఫోన్లను సిడిపిఒ శాంతకుమారికి ఇవ్వబోగా తీసుకునేందుకు ఆమె నిరాకరించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జి.సావిత్రి, రమాదేవి, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ పెట్టకుండా అడ్డుకోండి

ప్రజాశక్తి - మాచర్ల

విద్యుత్ స్మార్ట్ మీటర్లను తమ ఇళ్లకు బిగించనీయకుండా ప్రజలు తిరస్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు బి.మహేష్, వై.సురేష్ పిలుపునిచ్చారు. అదానీ స్మార్ట్ మీటర్లు వద్దు, పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం శ్రేణులు సోమవారం పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. మహేష్ మాట్లాడుతూ ప్రజలు తాము వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు చెల్లిస్తున్నారని, విద్యుత్ సంస్థ తాము బిగించిన మీటర్ల రీడింగును తమ సిబ్బంది ద్వారా తీయిస్తూ బిల్లులు వసూలు చేస్తోందని, ఆటంకాలు లేకుండా జరుగుతున్న ఈ ప్రక్రియను అదానీ ప్రయోజనాలకు అనుగుణంగా మారుస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు చీకట్లో మగ్గిపోవాల్సి వస్తుందన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్మార్ట్ మీటర్లు బిగించడానికి వ్యతిరేకిస్తూ పట్టణంలోని సుందరయ్య కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సంతకాలు సేకరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అదాని కంపెనీకి లాభాలు చేకూర్చేడానికి స్మార్ట్ మీటర్లను బిగిస్తోందని, ఈ విధానాన్ని

కూటమి ప్రభుత్వం మన రాష్ట్రంలో అమలు చేయడానికి పూనుకుందని విమర్శించారు. ప్రజలు ఎక్కువ విద్యుత్ వాడుకునే సమయంలో ఎక్కువ రేటు వసూలు చేయనున్నారని చెప్పారు. ఈ విధానాల వల్ల మనిషికి ఏడాదికి రూ.20 వేల విద్యుత్ భారం పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సచివాలయం వద్ద మంగళవారం జరిగే ధర్నాల్లో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వర్లు, కాలనీవాసులు ఆదిలక్ష్మి, వెంకన్న, సిలార్, సైదాబీ, సంపూర్ణ, సారధి నరసింహారావు, మహేశ్వరి సంధ్య వెంకటలక్ష్మి, షేక్ సైదామీరాబి, మస్తాన్‌బి, ఆదిలక్ష్మి, సంధ్య, అశ్విని, వెంకటసుబ్బమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని సచివాలయాల వద్ద మంగళవారం జరిగే ధర్నాల్లో ప్రజలంతా పాల్గొనాలని సిఐటియు పట్టణ కన్వీనర్ జె.రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా పట్టణంలోని 3వ వార్డు, రఘురామనగర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ అదాని కంపెనీ సిబ్బంది స్మార్ట్ మీటర్లు

బిగించేందుకు ఏ ఇంటికి వచ్చినా ఆ ప్రాంతంలోని ప్రజలంతా ఐక్యంగా అడ్డుకోవాలని కోరారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతాయని, మీటర్లుకయ్యే రూ.17 వేల ఖర్చును కూడా ప్రజలే చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డి.ఉమామహేశ్వరరావు, నానిక్య నాయక్, మహమ్మద్ అలీ, చిన్న, యేసు, జి.రజని, ఎం.జ్యోతి, టి.లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వేదికల ఆధ్వర్యంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా, ట్రూ అప్ ఛార్జీల పేరుతో మోపుతున్న విద్యుత్ భారాలను ఆపివేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని నాయకులు తెలిపారు. ఈ మేరకు క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్, ఆమంచి భవన్ రోడ్డులో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజా వేదిక కమిటీ సభ్యులు పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన కూటమే ఇప్పుడు వాటిని ఏర్పాటు చేస్తోందని విమర్శించారు. ప్రజలకు తీవ్ర నష్టం చేసే విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించేందుకు ఈ విధానం దారితీస్తుందని, దీన్ని ప్రజలంతా కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు టి.హనుమంతరావు మాట్లాడుతూ కార్పొరేట్లకు మాత్రమే మేలు చేకూర్చే ఈ విద్యుత్ విధానాన్ని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిందని, రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ అందుకు దాసోహం అంటున్నాయని దుయ్యబట్టారు. ప్రజలే స్వచ్ఛందంగా వీటిని వ్యతిరేకించి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
మంగళవారం 5 ఆగస్టు 2025

మంత్రి లోకేష్ నియోజకవర్గంలో ఎం.బుక్ కార్మికులకు అన్యాయం

కార్పొరేషన్ కార్యాలయం గేటు ఎదుట నిరసన తెలియజేస్తున్న ఎం బుక్ పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో ఎం బుక్ కార్మికులుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు దోపిడీకి గురవుతున్నారని సిఐటియు జిల్లా నాయకులు వేముల దుర్గారావు అన్నారు. ఎం బుక్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో రెండో రోజు మున్సిపల్ కార్యాలయం గేటు ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ టిడిపికి చెందిన కాంట్రాక్టర్ ఎం బుక్ కార్మికుల ఒక్కొక్కరి దగ్గర రూ.5000 కాస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. చాలీసాలని వేతనాలతో నెలకు రూ. పదిహేను వేలకు పని చేస్తున్నారని అన్నారు. కానీ కాంట్రాక్టర్ మాత్రం రూ.10000 మాత్రమే ఇస్తానని, పని చేస్తే చేయండి లేకపోతే వెళ్ళండి అని బెదిరింపులకు దిగడం దారుణమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి నారా లోకేష్ స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కాంట్రాక్టర్ బెదిరిస్తే బెదిరిపోరని అన్నారు. న్యాయంగా వాళ్లకు రావాల్సిన వేతనాన్ని మాత్రమే అడుగుతున్నామని అన్నారు. అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని కోరారు. పండుగ, ఆదివారం రోజుల్లో సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా 200 మంది కార్మికుల నుండి కాంట్రాక్టర్ రూ. కోటి 20 లక్షల దోపిడీ చేశారని అన్నారు. శ్రమ దోపిడి గురవుతున్న కార్మికుల సమస్యలను వెంటనే అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ స్పందించి పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యు దుర్గారావు, బి వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్‌చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ ఎం బాలాజీ, రజిని, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని ఫోన్‌లతో ఫలితాలు ఏలా..?

అధికారులకు ఫోన్‌లు అప్పగించిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

అంగన్వాడీలకు ఏడు సంవత్సరాల క్రితం ఇచ్చిన ఫోన్లు పనిచేయక నానా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే ప్రభుత్వం కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ప్రాజెక్టు అధికారులకు తమ ఫోన్‌లను తిరిగి అప్పగించారు. మంగళగిరి ప్రాజెక్టు కార్యదర్శి కే హేమలత మాట్లాడుతు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం పెడుతున్న యాప్ లు వలన పనిచేయక నానా ఇబ్బందులు పడుతున్నామని, ఎఫ్ ఆర్ ఎస్, ఈ కేవైసీ చేయాలన్న ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. ఐ సి డి ఎస్ అధికారి రెండు రోజుల్లో ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంగళగిరి ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు యూనియన్ నాయకులు సరళ, ఆర్ ఎన్ కుమారి పాల్గొన్నారు. ఫిరంగిపురంలో అంగన్వాడీలు రజని, ధనలక్ష్మి, విజయ, సిఐటియు నాయకులు ఎస్ఎం వలి ప్రాజెక్టు సిడిపిఓకు ఫోన్‌లను తిరిగి ఇచ్చారు. ప్రత్తిపాడులో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు అందరూ ప్రభుత్వం తమకు ఇచ్చిన సెల్ ఫోన్లను, సిమ్ లతోసహా తిరిగి సిడిపిఓ ఆఫీసులో సబ్మిట్ చేసేందుకు అన్ని సెక్టార్ నుండి తరలివచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమలత, కే పద్మలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు ఇప్పటికే ఐదు సంవత్సరాలు అయిందని ఫోన్లు 2జీబీ ర్యామ్ తో ఫోర్ జి నెట్వర్క్ కలిగిన ప్రభుత్వం ఇచ్చిన ఆన్లైన్ వర్కులకి సహకరించడం లేదని తెలిపారు. సెల్ ఫోన్లు మార్పు చేయమని పదేపదే చెబుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని, అన్ని యాప్లో పనితో అంగన్వాడి వర్కర్లు మానసిక వేదనకు గురవుతున్నారని, సమస్యలుపరిష్కరించే వరకు ఐదో తేదీ నుండి ఆన్లైన్ సేవలు పూర్తిగా ఆపివేసి ఆఫ్లైన్లోనే పనిచేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కోశాధికారి నగరాజకుమారి, ప్రాజెక్టు నాయకులు శివ పార్వతి, శ్రీ వాసవి, సుభాషిని, నవరత్నమని, విజయ, కమల జ్యోతి , శశికళ పాల్గొన్నారు. తెనాలిలో సాంకేతిక లోపలు కారణంగా అంగన్వాడీ కేంద్రాల్లో సెల్ ఫోన్లు తరచూ షట్ డౌన్ అవుతున్నాయని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎవిఎన్ కుమారి తెలిపారు. మొరాయిస్తున్న సెల్ ఫోన్ల స్థానంలో అత్యాధునిక సెల్ ఫోన్లు ప్రభుత్వం తరపున అందజేయాలని సిడిపిఓ కు వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీ టీచర్లు సమర్పించిన సెల్ ఫోన్లను తిరిగి ప్రభుత్వానికి అప్పగించేవిధంగా నివేదిక పంపిస్తామని సిడిపిఓ పి విజయ గౌరి తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు పిల్లి విజయలక్ష్మి, సెక్టార్ నాయకులు జె రంగా పుష్ప, షేక్ హసీనా బేగం, లలిత కుమారి, కె మధులత పాల్గొన్నారు.

మంగళగిరిలో

తెనాలిలో

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ సమగ్ర అభివద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రూ. 1.49 కోట్లతో 42,43వ డివిజన్ లలో చేపట్టనున్న అభివద్ధి పనులకు సోమవారం ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనీసం రహదారుల అభివృద్ధి చేపట్టలేదన్నారు. యూజీడీ పేరుతో పూర్తిగా రోడ్డు అంతటినీ తవ్వి వేసి, ఎక్కడ పడితే అక్కడ పనులు జరగకుండా నిలిపేసి, ఏ కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రానున్న కాలంలో ఇక్కడ పార్కులు, రోడ్ల విస్తరణకు రూ.కోటి వరకు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. 43వ డివిజన్, విద్యానగర్ 3వ లైన్ (రింగ్ రోడ్ నుండి సాయిబాబా ఆలయం వరకు 400 మీ పొడవుతో, 6 మీ వెడల్పుతో రూ.49.99 లక్షల వ్యయంతో హాట్ మిక్స్ సిమెంట్ రోడ్ నిర్మాణంకు, 2. 42వ డివిజన్, విద్యానగర్ 3వ లైన్‌లో 400 మీటర్ల పొడవు, 6 మీటర్ల వెడల్పుతో రూ.49.95 లక్షలతో రోడ్డు నిర్మాణంకు, 43వ డివిజన్, విష్ణు నగర్ వద్ద 870 మీ పొడవుతో రూ.49.90 లక్షల విలువైన సీసీ డ్రెయిన్లు నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపనలు చేసినట్టు వెల్లడించారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర,జనసేన రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యాదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్, మాల్పురీ పేరయ్య, వెంకటేష్, కిరణ్ రెడ్డి కూసం, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులపై అపుస్మా హర్షం

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాల విద్యశాఖ కమిషనర్ క్యాంపస్ ప్రొటెక్షన్ ఉత్తర్వులు విడుదల చేయటంపై ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ (అపూస్మా) రాష్ట్ర అధ్యక్షులు కొలసాని తులసి విష్ణుప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ స్కూల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యాలకు అకారణంగా బయట వ్యక్తుల నుండి, కొంతమంది తల్లిదండ్రుల నుండి అనేక ఒత్తిళ్లు దౌర్జన్యాలు ఎదుర్కోవటం పరిపాటిగా మారేదన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన జీఓ ప్రకారం ప్రైవేట్ పాఠశాలల ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ గుర్తులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన వస్తువులు, జెండాలు, శాలువాలు, కరపత్రాలు ప్రదర్శనలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. అలాగే పాఠశాల ఆవరణలో వాంఛనీయ సమూహాలు వ్యక్తులు, వివిధ సంఘాల పేరుతో ప్రవేశించి విద్యార్థులను, ఉపాధ్యాయుల్ని, విద్యా సంస్థల నిర్వాహకుల్ని భయభ్రాంతులకు గురిచేయటం, భౌతిక దాడులు చేయటం నేరమని చెప్పారు. సమావేశంలో సమావేశంలో అపుస్మా ఉపాధ్యక్షులు టి.మస్తాన్‌రావు, అడిషనల్ ట్రెజరర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు నాయుడు చక్రనాగ్, నగర అధ్యక్షులు కన్నా మాస్టర్, జిల్లా కోశాధికారి ఎస్.సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

తెనాలిలో నెల్లూరి వారి సోగ్గాడు కోడి పలావ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆహార ప్రియులను మెప్పించి, నోరూరించే రుచికరమైన వంటకాలను తెనాలి ప్రాంత ప్రజలకు అందించనున్నట్లు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు కారుమంచి సునీల్ సందీప్ అన్నారు. స్థానిక ఐలమ్మ రజకచెరువు సమీపంలో ఏర్పాటుచేసిన నెల్లూరి వారి సోగ్గాడు కోడిపలావ్ బోజనశాలను పాత్రికేయులు పెరుగు రాంప్రసాద్ తో కలసి సోమవారం ప్రారంభించారు. అందరికీ నచ్చే, నిరూరించే పసందైన వంటకాలను ఆహార ప్రియులకు పరిచయం చేయడమే లక్ష్యంగా సోగ్గాడు కోడి పలావ్ ఫ్యామిలి రెస్టారెంట్ ప్రారంభించినట్లు సునీల్ తెలిపారు. శుచి, శుభ్రత ప్రధాన కొలమానాలుగా రుచికరమైన ఆహారాన్ని అందజేస్తామని సీనియర్ జర్నలిస్ట్ పెరుగు రామ్ ప్రసాద్ అన్నారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే రుచికరమైన ఆహారంతో పాటు నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. అంతేకాకుండా కూరగాయల భోజనం, వెజ్, నాన్ వెజ్ కర్రీస్ తయారీలో చేయితిరిగిన వంట మాస్టర్లతో వంటలు వండిస్తున్నట్లు హెూటల్ నిర్వహకులు ఎం మల్యాద్రి తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది పొందుగల చైతన్య, బొనిగల ప్రదీన్, సిహెచ్ మణికుమార్ తదితరులు పాల్గున్నారు.

సమస్యలను పరిష్కరించాలని విఓఎల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

పనిభారం నానాటికీ పెరుగుతున్న దృష్ట్యా పనికి తగ్గ వేతనం చెల్లించాలని,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విఓఎ (యానిమేటర్) లు కోరారు. ఈ మేరకు సి ఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజ్ తో కలిసి తహశీల్దార్ హరిబాబు, ఎపిఎం చిన వీరయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యరాజు మాట్లాడుతూ,2002 నుంచి విఓఎలు పనిచేస్తున్నా తగిన వేతనం,హెచ్ ఆర్ పాలసీ అమలు కావడం లేదన్నారు. వి ఓ ఎ లు మహిళా గ్రూపు లకు సంబంధించిన తీర్మానాలు రాయడం,బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి,సిఐ ఎఫ్,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. పిఎంఎస్ బి వై,పిఎంజెబివై,ఈ - శ్రమ తదితర పథకాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత కూడా విఓఎ లపై మోపారని భాగ్యరాజు చెప్పారు. పనుల నిర్వహణ కోసం విఓఎ లకు సెల్ ఫోన్లు,లేదా ట్యాబ్స్ ఇవ్వాలన్నారు. పనికితగ్గ వేతనం చెల్లింపుకు,ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భాగ్యరాజు డిమాండ్ చేశారు.

పొగాకు పరిశీలిస్తున్న జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్

వ్యవసాయ కమిషనరేట్ వద్ద రేపు ధర్నా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రభుత్వ వైఫల్యం వలన దగా పడుతున్న పొగాకు రైతుల సమస్యలు పరిష్కారం కొరకు 6 వ తారీకు బుధవారం గుంటూరు చుట్టగుంట సెంటర్ లోని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, మండలాల్లోని గ్రామాలలో రైతు సంఘం నాయకులు పర్యటించి పొగాకు రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ పెదనందిపాడు మండలంలో ఉన్న 17 గ్రామాలలో పొగాకు సాగు చేశారని, కానీ గుంటూరు చుట్ట గుంట వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, 40 కిలోమీటర్లు దూరంలో ఉండటం వల్ల రవాణాకు రైతులు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. ప్రత్తిపాడు మండలంలోని రైతులకు పెదకాకాని వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, వారికి రవాణా ఖర్చులు అధికంగా అవుతున్నాయన్నారు. భారీ వర్షాలతో పంటను కాపాడుకోలేక మండలంలోని రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. పత్తిపాడు మండలంలో కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసి నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె శివరావు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ సంజన సింహ కు వినతిపత్రం సమర్పిస్తున్న ఫెడరేషన్ నాయకులు

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దీర్ఘకాలికంగా ఎదుర్కుంటున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుంటూరు, తెనాలిలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. తెనాలిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెనాలి డివిజన్ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వి సంజన సింహకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జతచేస్తూ పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం శ్యామ్ సాగర్ మాట్లాడుతూ అక్రిడేషన్లు అర్హతున్న ప్రతిఒక్కరికీ వచ్చేవిధంగా ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల ఇంటి స్థలాలు కేటాయింపు, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, ఎపి మాసపత్రికను పునరుద్ధరణ చేయాలని, సమాచార శాఖను బలోపేతం చేయాలని, రద్దైన ప్రమాద భీమా పథకాన్ని పునరద్దరించాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఆగస్టు 6న జరగనున్న కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవ సభ్యులు ఎస్ఎస్ జహీర్, డివిజన్ కార్యదర్శి అచ్యుత సాంబశివరావు, సభ్యులు డి కోటేశ్వరరావు, వివి నాయుడు, జి ప్రకాశరావు, ఎస్ సుభాష్ పాల్గొన్నారు.

ఐజిని సత్కరిస్తున్న పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

అత్యాధునిక హంగులతో పోలీసు కాన్ఫరెన్స్ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేసిన పోలీసు కాన్ఫరెన్స్ హాలును గుంటూరు రేంజ్ ఐజి ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి సోమవారం ప్రారంభించారు. అనంతరం మొదటి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ నూతన కాన్ఫరెన్స్ హాల్ పోలీస్ శాఖకు సంబంధించిన క్రైమ్ రివ్యూలు, శాఖాపరమైన అంతర్గత సమావేశాలు, శిక్షణా, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్.పి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకర్లతో సంబంధిత భద్రతా సమీక్ష సమావేశాన్ని ప్రారంభ కార్యక్రమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాలపై అవగాహన, ప్రత్యేక కార్యక్రమాలు, మహిళల రక్షణ కోసం శక్తి టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు.

ఆవోపా నగదు ప్రోత్సాహకాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల

అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఆర్యవైశ్య విద్యార్థులకు త్వరలో నగదు ప్రోత్సహకాలు అందజేయనున్నట్లు ఆర్యవైశ్య విద్యానిధి అధ్యక్షులు జెవికెఎన్ ప్రసాదు తెలిపారు.మాచర్ల పట్టణంలో చదివిన ఆర్యవైశ్య విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్, ఎంసెట్ పరీక్షలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులు 9491218777 వాట్సప్ నెంబర్‌కు వారి మార్క్ లిస్టులు, ఫోను నంబరు, ఇతర వివరాలు పంపి సంప్రదించాలని కోరారు. కమిటీ నిర్ణయం మేరకు దాతల సహకారంతో నగదు ప్రోత్సహకాలను అందజేస్తామన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని అంగలూరు గ్రామంలో శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సాధు సిద్ధ మూర్తి, లక్ష్మీ గణపతి ఈశ్వరమ్మ మంజునాధేశ్వర స్వామి, నందీశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టను సోమవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, శివశక్తి చైర్మన్ గోనుగుంట్ల లీలావతి సందర్శించారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం ఏర్పాటు చేయగా లీలావతి ప్రారంభించారు. టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఆర్.జగ్గారావు, సీనియర్ న్యాయవాది ఎన్.రామకోటేశ్వరరావు, ఈపూరు సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, డైరెక్టర్ ఎ.కోటేశ్వరరావు, సర్పంచ్ జి.శ్రీనివాసరావు, ఎన్.కిషోర్ పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న లీలావతి

ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరూ గ్రామంలో ఎరువుల దుకాణాలు, గోదాములను పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు సోమవారం తనిఖీ చేశారు. నాదెండ్ల, తూబాడు గ్రామాల్లో దుకాణాలను తహశీల్దార్, ఎంపిడిఒ, ఏవో తనిఖీ చేశారు. అధిక ధరలకు ఎరువుల విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో కావలసిన ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు ఏవో శ్రీలత సూచించారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

ఎరువుల విక్రయంలో ఎంఆర్‌పి కంటే అధికంగా ధరలు వసూలు చేసే షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. మండలంలోని శిరిగిరిపాడు, మిట్టమీదపల్లి, ఉప్పలపాడు, గ్రామాల్లోని షాపులను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులు కొనేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో ఎంపిడిఒ ప్రసాద్‌రావు, తహశీల్దార్ రాజశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి, మండల రెవెన్యూ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల బృందం తనిఖీలు చేసింది. తహశీల్దార్ చక్రవర్తి, ఎంపిడిఒ బి.శ్రీనివాసరెడ్డి, మండలం వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి ఈ తనిఖీలు చేపట్టారు. ఫారం 'ఓ' పత్రాలు లేని రూ.2.70 లక్షల విలువ కలిగిన 10 మెట్రిక్ టన్నులు ఎరువులు అమ్మకాలను నిలిపేశారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఎరువుల, పురుగుమందుల షాపులను తహశీల్దార్ సురేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి తనిఖీ చేశారు. ఆర్ఐ శ్రీహరి, ఏఈఓ ఆరీఫ్, దినకర్ పాల్గొన్నారు.

విద్యా వికాసమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కన్నా

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బాలబాలికల విద్యా వికాసమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు సత్తెనపల్లి, రాజుపాలెం కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో రూ.3.87 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. సమగ్రశిక్షా, పాఠశాల విద్యాశాఖ మంజూరు చేసిన రూ.కోటి 59 లక్షల 50 వేలతో కస్తూరిబా గాంధీ పాఠశాల రాజుపాలెంలో బాలికల అదనపు వసతి గృహం, రూ.కోటి 67 లక్షల 54 వేలతో సత్తెనపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికల అదనపు వసతిగృహం, సత్తెనపల్లి కేజీబీవీలో కంప్యూటర్ రూమ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, లైబ్రరీల కోసం రూ.60 లక్షల 10 వేలతో చేపట్టిన పనులకు శంకుస్థానపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం, సౌకర్యాలు ఉపయోగించుకుని బాలికలు ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి, టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలి, కార్యదర్శి జాన్‌బాబు, టిడిపి రాజుపాలెం మండల అధ్యక్షులు ఎ.నరసింహారావు, నాయకులు వై.రామస్వామి, డి.నాగేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు, పురుషోత్తం పాల్గొన్నారు. టిడిపి అధికార ప్రతినిధి, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు న్యాయవాది బి.నరసింహారావు కార్యాలయంలో నిర్వహించగా శ్రీనివాసరావుతో కేక్‌ను ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

బడిమానేసిన వారికి మళ్లీ చదువుకునే సువర్ణ అవకాశం ఓపెన్ స్కూల్

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఓపెన్ స్కూల్ యందు అడ్మిషన్ డ్రైవ్ పై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సోమయాజులు అధ్యక్షతన సోమవారం శిక్షణిచ్చారు. ఎంఇఒ టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారు, చదువును మధ్యలోనే మానేసిన వారు ఓపెన్ స్కూల్ విధానం- దూర విద్యా విధానం ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కొనసాగించటానికి మంచి అవకాశమన్నారు. గ్రామస్థాయిలో సచివాలయాల ద్వారా అంగన్వాడీ సిబ్బంది ద్వారా చదువుకు దూరమైన వారికి తెలపాలని కోరారు. అనంతరం దూరవిద్య పాఠశాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇఒపిఆర్‌డది కె.శరత్‌బాబు, హెచ్‌ఎంలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు

ఇంజినీరింగ్ విద్యార్థులు, తల్లిదండ్రుల అవగాహన సద్సులో బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో అందుకు అనుగుణంగా విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని తిరుమల ఇంజినీరింగ్ కాలేజీ ఛైర్మన్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ అధ్యక్షతన ఇంజినీరింగ్ మొదటి ఏడాది విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రహ్మనాయుడు, కళాశాల కరస్పాండెంట్ – సెక్రటరీ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో మంచి ఆశయంతో, లాభాపేక్షకు తావు లేకుండా ఇంజినీరింగ్ కళాశాల స్థాపించామన్నారు. తమ కళాశాలలో బహుళజాతి కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో అనేకమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాల అందిపుచ్చుకోవడానికి, కార్పొరేట్ రంగ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలలో సౌకర్యాలు, ప్రయోగశాలలు, భావవ్యక్తీకరణ, పర్సనాలిటీ డెవలప్మెంట్, సాఫ్ట్ స్కిల్ పెంపొందించుటకు డిజిటల్ తరగతులు తదితర కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ నల్లపోతు వెంకట్రావు, ట్రెజరర్ దండ బ్రహ్మానందం, వైస్ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు

రెండు కుటుంబాలకు బీమా చెక్కులు అందజేత

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం, కార్యకర్తల పిల్లల యోగక్షేమాలు, చదువుల విషయంలో టిడిపి ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇటీవలి కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా పరిహార చెక్కులను ఎమ్మెల్యే సోమవారం అందించారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి పున్నారావు, యడ్లపాడు మండలం మైదవోలు గ్రామానికి చెందిన పల్లపు పోతురాజు ఇటీవల మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాలకు రూ.5లక్షల చెక్కులు అందించారు.

12న నులిపురుగుల నివారణ దినం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలనపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నులిపురుగుల వలన పిల్లలలో రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వాటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూలు, పాఠశాల లలో ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రను ఇవ్వాలన్నారు. 1 నుండి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్ వాడి కేంద్రాలలో, 6-19 పిల్లలకు స్కూలు, పాఠశాలలో మాత్రను ఇచ్చి అక్కడే మంచి నీటితో మింగించాలన్నారు. 2 సంవత్సరాల లోపు పిల్లలకు (అర మాత్రమే) నీళ్లలో కలిపి వేయాలని తెలిపారు. ఆగస్టు 12 వ తేదిన డీవార్మింగ్ చేయబడని పిల్లలకు ఆగస్టు 20 వ తేదిన జరిగే మాప్ - అప్ రోజులో అల్బెండజోల్ మాత్రను వేయించాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నేడు విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని, ట్రూ ఆప్ చార్జీలను రద్దు చేయాలని, ప్రజలకు పెనుభారంగా మారే స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని కోరుతూ రాజధాని ప్రాంతం మందడంలో సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు రవి మాట్లాడుతూఅవినీతిపరుడు గౌతమ్ ఆదానితో తమిళనాడు ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాలన్నింటినీ రద్దు చేసుకున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు అన్నిటిని రద్దు చేసుకోవాలని కోరారు. వ్యాపార, వాణిజ్య సంస్థల వారిని భయపెట్టి ఇప్పటికే స్మార్ట్ మీటర్లను బిగించారని, ఇళ్లకు కూడా పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు అడ్డగిస్తుండటంతో వెనక్కు తగ్గుతున్నారని అన్నారు . సిబ్బంది దౌర్జన్యంగా స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నిస్తే వారిపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వాలని రవి కోరారు. గత పరిణామాలను గుణపాఠంగా తీసుకొని విద్యుత్ భారాలన్నింటినీ ఉప సంహరించుకోవాలని, ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల టెండర్ ను నిలిపివేయాలని రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు నందూరి శ్రీరామమూరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండలంలోని ఈమని గ్రామంలో స్మార్ట్ మీటర్లను బిగించవద్దని పాత మీటర్లనే ఉంచాలని కోరుతూ సోమవారం ఈమని గ్రామంలో కరపత్రాలు పంచి మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ గతం నుండి ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో సర్దుబాటు చార్జీలు పేరుతో కస్టమర్ సర్వీస్ ఛార్జీలు పేరుతో పేదలపై భారాలు వేశారని, ఇప్పుడు స్మార్ట్ మీటరుతో మరింత భారాలు వేయాలని చూస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6న దుగ్గిరాల సబ్ స్టేషన్ వద్ద జరిగే ధర్నాలో వినియోగదారులంతా పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో వై బాబురావు బి రామారావు ఏసు పాదం ఎన్ వాణి ఎస్ అన్నమ్మ పి నరేంద్ర సిహెచ్ సురేష్ పాల్గొన్నారు

ప్రజాశక్తి మంగళగిరి : ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే నిలిపివేయాలని సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. మూడో వార్డులో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో కొత్తపేట, గండాలయ పేట ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ విద్యుత్ వినియోగదారుల నుండి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు జరిగిన సభల్లో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించడానికి ముమ్మరంగా కృషి చేస్తుందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లపై ఈనెల 5వ తేదీన మంగళగిరి విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో విద్యుత్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎం నాగేశ్వరావు, ఎస్ గణేష్, నాని, కాళిదాసు పాల్గొన్నారు. మంగళగిరి పట్టణంలోని పాత మంగళగిరి, మార్కండేయ కాలనీలో సోమవారం సాయంత్రం స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు టి శ్రీరాములు, పి రామచంద్రరావు, ఈ కాటమరాజు, ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ క్తి - తాడేపల్లి : ప్రజలకు గుదిబండగా మారిన స్మార్ట్ మీటర్లు వద్దంటూ సోమవారం తాడేపల్లి పట్టణంలోని 11 12 వార్డుల్లో ప్రజాసంఘాల నాయకులు సంతకాలు సేకరించారు. సిమెంట్ ఫ్యాక్టరీ బ్రహ్మానందపురంలో కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కూటమి ప్రభుత్వం ఇబడి ముబ్బడిగా పెంచిన కరెంటు చార్జీలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రూపు సమావేశాల్లో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ ప్రజలను మరింత దోపిడీ చేయడానికి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ఇప్పటికే అనేక చోట్ల బిల్లులు విపరీతంగా వస్తున్నాయని, ప్రజలు స్మార్ట్ మీటర్ లు దెబ్బకి బెంబేలెత్తుతున్నారని ఆయన చెప్పారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు రద్దు చేసే చర్యలు చేపట్టాలని, అందుకోసం మంగళవారం నులకపేట కరెంట్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలు యావన్మంది ప్రజానీకం పాల్గొని తమ నిరసనను తెలియజేయాలన కోరారు. కార్యక్రమంలో ఎం మల్లేశ్వరి, నాగవేణి, వి రమణ, వాణి, నాగమణి, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, సుబ్బారావు, గురవయ్య, రమాదేవి, సాంబశివరావు, పిచ్చయ్య, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

మూడ్రోజుల్లో పింఛను పునరుద్ధరణ

ప్రజాశక్తి దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాల యాదవ్ పాలెం కు చెందిన ఎద్దు సుబ్రహ్మణ్యం అనే వద్ధ వికలాంగుడు పొందుతున్న పెన్షన్ ఆగస్టు నెలలో నిలిపివేశారు. అంగవైకల్య వెరిఫికేషన్ సర్టిఫికెట్ తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో పొందాలని అధికారులు తెలిపారు. అనారోగ్య రీత్యా అతను పొందలేక పోవటంతో పెన్షన్ నిలిపివేశారు. కుటుంబ సభ్యులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఈ విషయం తెలుపగా వారు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి జిల్లా అధికారులకు ఈ విషయమై సమస్య పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో స్పందించిన జిల్లా యంత్రాంగం సంబంధిత పత్రాలు పూర్తిచేసి పంచాయతీ ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు అతనికి అందవలసిన ఆరువేల రూపాయల పెన్షన్ను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరు నరసింహారావు పర్వతనేని హర్ష నక్క చిరంజీవి పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణే మున్సిపాలిటీ లక్ష్యం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో సోమవారం నిర్వహించిన పారిశుధ్య పనులను తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ రాధికా రమేష్ పర్యవేక్షించారు. స్థానిక రెండో వార్డు హయ్యర్ పేట ప్రాంతంలో మురుగు కాల్వల్లో తిష్టవేసిన పూడికలను పారిశుధ్య కార్మికులతో కలసి తొలిగించారు. పట్టణాలతో పాటు, శివారు ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే మున్సిపాలిటీ ప్రధాన ధ్యేయమన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి ఏసుబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గున్నారు.

ప్రజల్లో సానుకూలత

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోందని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మందడం శివారు గ్రామం తాళ్లాయపాలెంలో సోమవారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రికి టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గ్రామంలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల స్పందన ఏ విధంగా ఉందో తెలుసుకోవాలన్న ఉద్దేశంతో సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామంలో 50 ఇళ్లకు వెళ్లడం జరిగిందని, కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు సినిమాకు ఏడు పురస్కారాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అధునాతన సాంకేతిక ప్రమాణాలే తెలుగు సినిమాకు జాతీయ కిరీటం తెచ్చి పెట్టిందని సినీదర్శకులు దిలీప్ రాజా అన్నారు. స్థానిక మా-ఎపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత చలనచిత్ర 71వ జాతీయ పురస్కారాల్లో తెలుగు సినిమాకు ఏడు పురస్కారాలు రావడం శుభపరిణామం అన్నారు. బాలీవుడ్ కు ధీటుగా టాలీవుడ్ సినిమాలు నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. జాతీయ పురస్కారాలకు ఎంపికైన ఏడుగురికి అభినందనలు తెలియజెప్పే తీర్మానాన్ని మా ఎపి ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు. రొటీన్ కు భిన్నంగా హీరో బాలక్రిష్ణ నటించిన భగవంత్ కేసరి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా నిలవడం జ్యూరి నూతన పంథాకు నిదర్శనమన్నారు. సమావేశంలో నటులు వేమూరు విజయ్ భాస్కర్, నటులు మిలటరీప్రసాద్, ఆరాధ్యుల కన్నా, అయ్యప్ప, గంగారపు సుబ్బారావు, బసవ రత్న, వుయ్యూరు విశ్వనాథ్, కారుమూరు శివరామిరెడ్డి, వాకా ఆదినారాయణ, తన్నీరు రమణ, చినరాయుడు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ పిజిఆర్ఎస్‌లో 11 అర్జీలు

ప్రజాశక్తి తెనాలి : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 17 అర్జీలు దాఖలయ్యాయి. రెవిన్యూ 11, పోలీస్ 2, విద్యాశాఖ కు సంబంధించి 2, విద్యుత్ శాఖకు సంబంధించి ఒక అర్జీ దాఖలైనట్లు సబ్ కలెక్టర్ చెప్పారు. ప్రధానంగా పినపాడుకు చెందిన అంగిరేకుల హరి శంకరరావు తన భూమికి రీ సర్వే నిర్వహించాలని, గతంలో జరిగిన సర్వేలో తనకు రెండు సెంట్లు భూమి తగ్గిందని సబ్ కలెక్టర్ కు వివరించి అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తాసిల్దార్ కె వి గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం కొత్తపేట తాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో పలు ప్రాంతలనుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. మున్సిపాలిటీ పరిధిలో పెన్షన్ అందలేదని-1, పంచాయతీ పరిధిలో మాంసం దుకాణం నిర్వహించవద్దని-1, ఇళ్ల మధ్యలో వైన్ షాప్ తీసేయాలంటూ-1, కొలకలూరు గ్రామంలో భూ వివాదంపై-1 అర్జీలను నమోదుచేసినట్లు ఎమ్మార్వో గోపాలకష్ణ తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజా వినతులపై అలసత్వం వహిస్తే సహించమని అధికారులకు సూచించారు.

గుంటూరు పశ్చిమలో రూ.1.49 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గపరిధిలో రూ.1.49 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గల్లా మాధవి శంకుస్థాపన చేశారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గలోని 42, 43 డివిజన్లలోని విద్యానగర్, వికాస్ నగర్‌లలో సి.సి రోడ్లు, హాట్ మిక్స్ బి.టి రోడ్లు నిర్మించటానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ స్టేడియం ఎన్నికలకు పూర్తయిన నామినేషన్ల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు వచ్చిన మొత్తం 59 నామినేషన్ల పరిశీలన పూర్తి అయ్యిందని, అన్ని నామినేషన్లు నిబంధనల ప్రకారం ఉన్నాయని జిఎంసి డిప్యూటీ కమిషనర్, ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా నామినేషన్లను ఎన్‌టిఆర్ స్టేడియంలో ప్రదర్శించామన్నారు. నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉందని, 3 గంటల తరువాత తుది జాబితా విడుదల చేస్తామన్నారు. సొసైటీలో శాశ్వత సభ్యత్వం కలిగిన అభ్యర్థులు అందరూ ఈనెల 10వ తేదీలోగా సభ్యతానికి సంబంధించిన ఐ.డి నెంబర్, పేరు, ఫోన్ నెంబర్ వంటి వివరాలను, రెండు పాస్ పోర్ట్ ఫోటోల వెనుక వైపు రాసి, స్టేడియంలోని కౌంటర్‌లో తప్పనిసరిగా అందచేయాలన్నారు.

టిడ్కో గృహాల వద్ద వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నవులూరు గ్రామంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద దివిస్ లాబరేటరీ వారి సౌజన్యంతో సుజలా సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిరణ్ చంద్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ మోడల్ మంగళగిరి నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకే ఈ మినరల్ వాటర్ ప్లాంట్లను దివిస్ లాబరేటరీ ద్వారా స్వచ్ఛమైన తాగునీరును అందిస్తున్నారని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన ధ్యేయంగా ఈనెల ఆరో తారీఖున మంగళగిరి వి టి జె ఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని జవ్వాది చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో చర్చిస్తూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విదేశాలలో పర్యటించి పరిశ్రమలను తీసుకువస్తున్నారని అన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలుపట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనే విధంగా ప్రజలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్థసారథి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మర్రి ఏసుబాబు, రుద్రు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ప్రయాణించండి

ప్రజాశక్తి దుగ్గిరాల

దుగ్గిరాల రైల్వే గేటు మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు రెండు రోజులపాటు మూసివేస్తున్నట్లు స్థానిక స్టేషన్ సూపరింటెండెంట్ టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మార్గం ద్వారా ప్రయాణించేవారు ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ప్రయాణించాలని కోరారు. మూడో లైన్ నిర్మాణం పనుల్లో భాగంగా గేటు మూసి వస్తున్నట్లు ఆయన తెలిపారు.

పీజీ 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఏప్రిల్ నెలలో జరిగిన పీజీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాద్ సోమవారం తెలిపారు. ఎంఏ తెలుగు, సంస్కృతం, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, హాస్పిటల్ మేనేజ్మెంట్, ఎంబీఏ టిటిఎం జిల్లా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. రీవాల్యుయేషన్కు ఈనెల 13వ తేదీ లోపు ఒక్కొక్క పేపర్‌కు రూ.1860లు చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిరాక్స్ కాపీల కొరకు రూ.2190లు చెల్లించాలన్నారు.

విజ్ఞాన్‌లో బీటెక్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న లావు రత్తయ్య

విద్యార్థుల జీవితంలో సంతోషం, బాధ, కష్టాలు, నష్టాలు అన్నీ ఉండాలని అప్పుడే ఉన్నతంగా ఎదుగుతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడి లోని విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి లావు రత్తయ్య మాట్లాడుతూ చదువు, అభివృద్ధి సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ అని తెలిపారు. నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థులలో 75 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ తమ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం నుంచి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్, విద్యార్థులను గ్లోబల్ కోడింగ్ ప్లాట్‌ఫామ్‌లు అయినటువంటి లీట్‌కోడ్, కోడ్చెఫ్, హ్యాకర్ రాంక్‌లలో ప్రాక్టీస్ చేయించటం వలన విద్యార్థులు మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మారథాన్ పోటీల్లో టిజెపిఎస్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ

హెచ్ఐవిపై అవగాహన కోసం గుంటూరు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగము నిర్వహించిన 5 కిలోమీటర్ల పరుగుపందెంలో మహిళా విభాగంలో టిజెపిఎస్ కాలేజి ఇంటర్ విద్యార్థిని ఎస్.కె.పర్వీన్ మొదటి స్థానం కైవసం చేసుకుందని, కలెక్టర్ చేతులమీదుగా రూ.10వేల నగదు బహుమతి అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి తెలిపారు. చదువుతో పాటు క్రీడలలో రాణిస్తున్న పర్వీన్‌ను కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించటం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దఢంగా ఉంటారని తెలిపారు. క్రీడల ద్వారా ఉద్యోగావకాశాలు కూడా ఉంటాయన్నారు. ఈనెల 25న రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. పర్వీన్‌ను కళాశాల అధ్యక్షులు శ్యాం సుందర్, పాలకవర్గం సభ్యులు, పి.జి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వ్యాయామ అధ్యాపకులు టి.వాసుదేవరావు, కోచ్ ఆర్.శివాజీ, ఇంటర్మీడియట్ ఇంచార్జ్ జి.సురేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ అభినందించారు.

కెఎల్‌పి స్కూల్లో ఘనంగా నవారంభ్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో సోమవారం ప్లస్ 1 విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నవారంభ్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్లస్ 1, ప్లస్2 మరిచిపోలేని మైలురాయిగా నిలవాలని, తోటి విద్యార్థులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ విద్యాకాలాన్ని ఆహ్లాదంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె.బసవపున్నయ్య, ఏఒ కె.వెంకటరావు, స్కూల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ శైలజ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన వారికి వినతులను స్వీకరించిన జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ సోమవారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి భయాందోళన లేకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయవచ్చని భరోసా ఇచ్చారు. ప్రజల నుండి అందిన రాతపూర్వక ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు ప్రేరేపించి, చట్టపరంగా విచారణ జరిపి తగిన పరిష్కారం అందించాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దష్టి సారించి, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, భూ వివాదాలు, ఇతర వివిధ సామాజిక సమస్యలపై ప్రజలు తమ వినతులను ఆయన పరిశీలించారు. వాటిని అధికారుల దష్టికి తీసుకువెళ్లి వెంటనే తగినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు ఎస్‌పిలు హనుమంతు, రవికుమార్, డిఎస్‌పిలు శ్రీనివాసరెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా స్వాతంత్ర్య దినోత్సవాల ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లాలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించటానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ భార్గవ్‌తేజతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతాయని, రాష్ట్ర మానవవనరులు అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఆర్‌టిజి శాఖల మంత్రి నారా లోకేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. పెరేడ్ గ్రౌండ్స్‌లో గ్రౌండ్ ప్రిపరేషన్, డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, బందోబస్తుకు చర్యలు చేపట్టాలన్నారు. సీటింగ్ ఏర్పాట్లు, విద్యార్థులతో సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ, వివిధ శాఖలలో గత సంవత్సర కాలంగా అమలు జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలకు ప్రతిపాదించిన వివరాలను ఆగష్టు 7వ తేది నాటికి అందించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సజావుగా కొనసాగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ ఎన్ఎస్‌కె. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఆర్‌డిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు మళ్లీమళ్లీ వస్తున్నాయి

శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ , జెసి తదితరులు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులే మళ్ళీ మళ్ళీ వస్తున్నాయని, అలా రాకుండా అర్జీదారుని సమస్యను నిర్దేశిత గడువు లోగా పూర్తిగా పరిష్కరించాలని తిరిగి అదే సమస్యపై అర్జీ దాఖలు కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి,ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు ప్రజల నుండి 286 పిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చారు.. స్థలాలు చూపించలేదు

నగరంలోని వెంగయ్య నగర్, శాంతినగర్, వసంతరాయపురం, నెహ్రూనగర్ ప్రాంతాల్లోని నిరుపేదలకు 2022లో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన ప్రకారం ఇళ్ల స్థలాలు చూపించాలని సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, డొంకరోడ్డు శాఖ కార్యదర్శి జి.శంకర్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఆయా కాలనీల్లో అద్దెకు ఉంటున్న పేదలకు వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, పట్టాలు ఇచ్చిందని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ కూడా చేశారన్నారు. అంతే కాకుండా గృహనిర్మాణ శాఖ ఇల్లు కట్టుకునేందుకు మంజూరు పత్రం కూడా ఇచ్చిందన్నారు. కానీ స్థలాలు మాత్రం ఇంత వరకూ చూపించలేదన్నారు. ప్రస్తుతం వారంతా అద్దె ఇళ్లలో ఉంటున్నారని, పెరిగిన అద్దెలు, నిత్యావసర సరకుల ధరలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం లబ్దిదారులకు స్థలాలు చూపించి, ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో లబ్దిదారులు జి.పద్మజ, చల్లా భవాని, బి.తిరుపతమ్మ తదితరులున్నారు.

ఎరువుల కొరతను నివారించాలి

జిల్లాలో ఎరువుల కొరత నివారించాలని కోరుతూ వైసిపి నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు.అన్నదాత సుఖీభవ గతేడాది ఎగ్గొటారన్నారు.ఈ ఏడాది కూడా విడతల వారీగా ఇస్తామని చెబుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో క్రమం తప్పకుండా ప్రతి ఏటా రూ.13500లు ఇచ్చామని గుర్తు చేశారు. రైతుల పరామర్శకు వెళుతుంటే పోలీసులతో అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పుడు ఎరువుల కొరత, ముఖ్యంగా యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు.యూరియా కోసం రైతులు క్యూలు కడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి కొరత నివారించాలని లేని ఎడల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు టి.కల్పలత, మురుగుడు హనుమంతరావు, నాయకులు అన్నాబత్తిన శివకుమార్, నూరి ఫాతిమా, అంబటి మురళి, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాన్ని గ్రూప్ లీడర్ సొంతానికి వాడుకుంది

డ్వాక్రా గ్రూపు లీడర్ అక్రమాలను అరికట్టి, తమకు న్యాయం చేయాలంటూ తెనాలి మండలం, సుల్తానాబాద్, వడ్డెర కాలనీకి చెందిన అక్షయ డ్వాక్రా గ్రూపు సభ్యులు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. 2022లో రూ.10 లక్షల రుణం తీసుకున్నామని, అయితే గ్రూప్ లీడర్ కె.సరళ తనతోపాటు మరో ముగ్గురి పేరుపైన ఉన్న లోన్ అమౌంట్ తీసుకుందని, మిగిలిన ఆరుగురి రుణం ఇచ్చిందన్నారు. అయితే అప్పటి నుండి రుణ చెల్లింపుల విషయంలో లీడర్ జాప్యం చేసిందన్నారు. ఆరుగురు సభ్యులు ప్రతి నెలా లోన్ కింద చెల్లిస్తున్న మొత్తం కూడా బ్యాంకుకు చెల్లించకుండా తన సొంతానికి వాడుకుందన్నారు. రుణం చెల్లించట్లేదని బ్యాంకు అధికారుల నుండి నోటీసులు అందిన తర్వాత అసలు విషయం తెలిసిందన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో వి.రమాదేవి, టి.విజయ, కె.దుర్గా, బి.కౌసల్య, టి.బాలసుజాత, బి.జ్యోతి, పరిశుద్ధ ఉన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-గుంటూరు



అర్జీలు స్వీకరిస్తున్న మేయర్, అడిషనల్ కమిషనర్

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ వంటి వేదికలలో ప్రజలు వారి సమస్యలపై అందిస్తున్న అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శాశ్వత పరిష్కారం లభించే విధంగా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మేయర్ రవీంద్ర, అదనపు కమిషనర్ ఓబులేసు పాల్గొని అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ, ప్రజారోగ్య, అకౌంట్స్ విభాగానికి చెందిన 31 అర్జీలును స్వీకరించారు. తొలుత కమిషనర్ ఛాంబర్‌లో జరిగిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఫోన్ ద్వారా 20 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ(ఇంచార్జి)లు రామారావు, సోమశేఖర్, మేనేజర్ బాలాజీబాష పాల్గొన్నారు.